క్లుప్తంగా

డిగ్రీ ప్రవేశాల కోసం సహాయ కేంద్రం ఏర్పాటు

పీలేరు రూరల్ : 2024 – 25 విద్యా సంవత్సరానికి డిగ్రీ కోర్సుల్లో ప్రవేశానికి అన్నమయ్య జిల్లాకు సంబంధించి స్థానిక సంజయ్‌గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సహాయ కేంద్రం (హెల్ప్‌లైన్‌సెంటర్) ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ఉన్నత విద్యామండలి నుంచి ఉత్తర్వులు అందినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. సుధాకర్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో డిగ్రీ అడ్మిషన్ పొందే విద్యార్థులు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ సందేహాలు, అడ్మిషన్ల సందేహాలకు ఇకడ సమాధానం లభిస్తుందని తెలిపారు. ఏవైనా సందేహాలు ఉంటే సహాయ కేంద్ర సమన్వయకర్త సైపుల్లా 7889693442 నెంబరులో సంప్రదించాలని కోరారు.

గృహ నిర్మాణ సామగ్రి పంపిణీ చేయండి

నిమ్మనపల్లె : పక్కాగృహ నిర్మాణ లబ్ధిదారులకు వెంటనే నిర్మాణ సామగ్రిని అందజేయాలని మదనపల్లె హౌసింగ్ ఇంచార్జ్ డీఈ దీన దయాళ్ రాజు అన్నారు. సోమవారం నిమ్మనపల్లెలోని హౌసింగ్ గోడౌన్‌ను తనిఖీ చేసి నిల్వ ఉన్న స్టాక్ వివరాలను పరిశీలించారు. గృహ నిర్మాణ సామగ్రి పొందాల్సిన లబ్ధిదారుల వివరాలను ఏఈ అమర్‌నాథ్‌ను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ అమర్నాథ్, వర్క్ ఇన్స్పెక్టర్ అనూష, సీఓ రవి పాల్గొన్నారు.

1400 లీటర్ల సారా ఊట ధ్వంసం

కేవీపల్లె : మండలంలోని దిగవగొల్ల అటవీ ప్రాంతంలో సారా బట్టీలపై దాడులు నిర్వహించి 1400 లీటర్ల సారా ఊట ధ్వంసం చేసినట్లు పీలేరు సెబ్ సీఐ శ్యాంప్రసాద్ తెలిపారు. సోమవారం పీలేరు సెబ్, రాయచోటి స్పెషల్ టీం దిగవగొల్ల సమీపంలోని అటవీ ప్రాంతంలో విస్తృతంగా దాడులు నిర్వహించారు. సారా తయారీకి సిద్ధంగా ఉంచిన బెల్లపు ఊటను గుర్తించి ధ్వంసం చేశారు. ఈ దాడిలో సెబ్ ఎస్‌ఐ లక్ష్మీనరసయ్య, సిబ్బంది శేఖర్, సుధాకర, సురేష్, రమేష్, చందు, నాగేంద్ర, శివసుదర్శన్‌రావు, సునీల్ సుకుమార్ పాల్గొన్నారు.

స్టాఫ్ నర్స్‌పై దాడి అమానుషం

పీలేరు రూరల్ : తిరుపతి రుయా ఆస్పత్రిలో స్టాఫ్‌నర్స్ యశోదపై పేషెంట్ దుర్గాప్రసాద్ దాడి చేసి గాయపరచడం అమానుషమని ఏపీ హెల్త్ అండ్ మెడికల్ స్టాఫ్ అసోసియేషన్ (హంస) జిల్లా అధ్యక్షుడు రాజా అన్నారు. సోమవారం స్థానిక ఏరియా ఆస్పత్రిలో భోజన విరామ సమయంలో జిల్లా ఏపీ హంస యూనియన్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాడికి పాల్పడిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్, ఏపీ హంస సభ్యులు ఇమ్రాన్, గిరిబాబు, శాంతకుమార్, గంగమ్మ, స్వర్ణలత, జయలక్ష్మీ, వెంకటసుబ్బమ్మ, శోభారాణి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీకి రూ.95 వేల ఆదాయం

పెద్దతిప్పసముద్రం: స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన వేలం పాటలో పంచాయతీకి రూ.95,300ల ఆదాయం వచ్చినట్లు కార్యదర్శి మహబూబ్ బాషా తెలిపారు. సర్పంచ్ తమక శంకర్ ఆధ్వర్యంలో వేలం పాట నిర్వహించారు. వారపు సంతకు రూ.45,600లు, బస్టాండ్ గేట్ రూ.34,300లు, జంతు వధశాల రూ.15,400లకు హెచ్చు పాటాదారులు దక్కించుకున్నారు.

అమ్మవారికి ప్రత్యేక అలంకరణ

మదనపల్లె సిటీ: వారాహి నవరాత్రులను పురస్కరించుకుని సోమవారం స్థానిక అయ్యప్పనగర్‌లో వెలసిన శ్రీ బాల అయ్యప్పస్వామి ఆలయంలో గాయిత్రిదేవి అమ్మవారికి విభూతి అలంకారం చేశారు. ఉదయం అభిషేకం ,మహా మంగళహారతి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. సాయంత్రం అమ్మవారిని విశేష అలంకరణ చేసి భక్తులకు దర్శనం కల్పించారు. లలితా సహస్రనామపారాయణం,పంచహారతులు నిర్వహించారు.

అతిసారపై అవగాహన

తంబళ్లపల్లె: తాగునీరు, ఆహార కలుషితంతో ప్రబలే అతిసార (డయేరియా)పై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని కోసువారిపల్లె పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనుపమ వైద్య సిబ్బందికి సూచించారు. సోమవారం కోసువారిపల్లె, కొటాల పంచాయతీల్లో జరిగిన అవగాహన కార్యక్రమాలను పరిశీలించారు. ప్రజలు అతిసార బారిన పడిన వెంటనే ఓఆర్ఎస్ ద్రావణాన్ని తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పీహెచ్ఎన్ సుమలత, ఎంఎల్‌హెచ్‌పీ జ్యోతి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పశుగ్రాస వారోత్సవాలు

కలికిరి: మండలంలోని టి.సండ్రావారిపల్లిలోని మండల రైతు సేవా కేంద్రంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సోమవారం పశుగ్రాస వారోత్సవాలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన పశుసంవర్ధక శాఖ మదనపల్లి ఏడీ కే.సత్యనారాయణ మాట్లాడుతూ పచ్చి మేత పశులలో పాల దిగుబడిలో ప్రధానంగా ప్రభావం చూపుతుందని, వివిధ రకాల గడ్డి రకాల నమూనాలపై రైతులకు వివరించారు.

జనహృదయ విజేత వైఎస్సార్

- ప్రజల గుండెల్లో చెరగని ముద్ర
- రాజన్న ఆశయసాధనకు కృషి
- ప్రజల పక్షాన పోరాటానికి వైఎస్సార్ సీపీ సిద్ధం





మదనపల్లె: మహానేత జయంతి సందర్భంగా కేక్ కట్ చేస్తున్న నాయకులు, గుర్రంకొండ : వైఎస్సార్‌చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

మదనపల్లె : వ్యవసాయానికి ఉచిత విద్యుత్, 108, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, పొదుపు సంఘాల మహిళలకు పావలావడ్డీ రుణాలు, అర్హులందరికీ ఇళ్ల తదితర అనేక సంక్షేమ పథకాలతో జనహృదయ విజేతగా వైఎస్సార్ నిలిచిపోయారని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త నిసార్‌అహ్మద్ అన్నారు. సోమవారం మహానేత వైఎస్సార్ 75వ జయంతి సందర్భంగా తట్టివారిపల్లెలోని వైఎస్సార్ విగ్రహానికి పార్టీనేతలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వైఎస్సార్ సీపీ సమన్వయకర్త నిసార్‌అహ్మద్, మాజీ ఎమ్మెల్సీ బి.నరేష్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజారెడ్డి, వైస్‌చైర్మన్ జింకాచలపతి తదితరులు వైఎస్సార్ సీపీ అభిమానులు, నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్‌చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...విపక్షాలు సైతం కొనియాడిన వ్యక్తిత్వం కలిగిన, విలక్షణ నాయకుడు వైఎస్సార్ అన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా జలయజ్ఞం ప్రాజెక్టులతో, రైతు పథకాలతో వ్యవసాయాన్ని పండగలా మార్చి ప్రజారంజక పాలనను దేశానికి చూపించిన నాయకుడు వైఎస్సార్ అన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు వెలుగుచంద్ర, ఆనందపార్థసారధి, తట్టిశ్రీనివాసులురెడ్డి, సిద్ధలవేమారెడ్డి, ఎస్.ఇర్ఫాన్‌ఖాన్, గుండ్లూరురఫీ, ఎస్.ఏ.కరీముల్లా, సర్పంచ్ ఈశ్వరయ్య, పోతబోలునాగరాజ, కత్తిరాజు, గౌడసాని వెంకటరమణ, నాగరాజరెడ్డి, మునిశేఖర్, ఆంజనేయులు, కౌన్సిలర్ డిష్‌రామకృష్ణారెడ్డి, ఆర్.వి. శివారెడ్డి, ప్రసాద్‌బాబు, సుగుణ,షేక్ షబానా, రేణుక, పాల్‌చంద్రశేఖర్, చరణ్, మహేష్, రహంతుల్లా పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి మారు పేరు

కురబలకోట: అభివృద్ధి, సంక్షేమానికి వైఎస్సార్ మారుపేరుగా నిలిచారని మండల పార్టీ కన్వీనర్ కె. వాసుదేవరెడ్డి, సర్పంచులు పోరెడ్డి విశ్వారెడ్డి, ఆర్కే కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం వైఎస్సార్ జయంతిని వివిధ గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. అంగళ్లులోని చిన్నతట్టివారిపల్లె,దాదంవారిపల్లెల్లో వైఎస్సార్ విగ్రహాల వద్ద కేక్ కట్‌చేసి నివాళులు అర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ పేదలు, రైతులతో పాటు ప్రజల జీవన ప్రమాణాలు పెరగాలని వైఎస్సార్ ఎంతగానో పరితపించారన్నారు. ముక్రా దామోదర్ రెడ్డి, ఉమాపతిరెడ్డి, మధు, అమరనాధరెడ్డి, బండపల్లె కృష్ణారెడ్డి, తెట్టు శ్రీనివాసులు, మొలక గోపాల్‌రెడ్డి, కులదీప్ రెడ్డి, రాజశేఖర్, ఆరోగ్యపురం ఆనందకుమార్ పాల్గొన్నారు.

పెద్దతిప్పసముద్రంలో..

పెద్దతిప్పసముద్రం: మండల కేంద్రంలో సోమవారం వైఎస్సార్‌సీపీ నాయకులు, క్యాకర్తలు దివంగత మహానేత వైఎస్సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మద్దయ్యగారిపల్లిలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ప్రజా ప్రతినిధులు, నాయులు మహమూద్, శివన్న, శోభా సంకర్, డ్రిప్ రమణ, తమక శంకర్, కార్యం చంద్ర, కొట్టి మల్లి, ఖాదర్‌వలి,ఉత్తన్న,రవికుమార్, చెన్నకేశవరెడ్డి, సయ్యద్‌బాషా, హరిప్రసాద్, ఓబులేదు, సుబ్బిరెడ్డి, వెంకటరెడ్డి, కేవీ రమణ, మేకల చంద్ర,గొర్ల శీనా, సాదిక్, మహబూబ్‌బాషా, పీఎస్ మధు, హెచ్ బాబు, వెంకటేశ్వర రెడ్డి, కేశవ్ భాస్కర్‌నాయుడు, గిరీస్వామి, ఆసిఫ్, సద్దాం, దీపాల వెంకట్రమణ, మెకానిక్ చంద్ర పాల్గొన్నారు.

పెద్దమండ్యంలో..

పెద్దమండ్యం: మండలంలోని సీ గొల్లపల్లె పంచాయతీలోని బాటవారిపల్లె, పెద్దమండ్యం బస్టాండు కూడళ్లలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సోమవారం వైఎస్సార్ జయంతిని ఘనంగా జరుపుకొన్నారు. వైఎస్సార్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి, పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు పంచిపెట్టారు. మాజీ జెడ్పీటీసీ గుర్రం రమేష్, సర్పంచ్‌లు సోదనపల్లె బాషా, జింకా విశ్వనాద, కంటి విశ్వనాధరెడ్డి, ఎంపీటీసీ మంచూరి జయరాం, మండల కన్వీనర్ చాంద్‌బాషా, జెఎస్‌వీ కన్వీనర్ కన్నపు రెడ్డెప్పరెడ్డి, కోసూరి రామక్రిష్ణ, గుర్రం రామచంద్ర, వాటర్‌షెడ్ కమిటీ చైర్మన్ రమణారెడ్డి, మాజీ సర్పంచ్‌లు విజయకుమార్, చిన్నప్ప పాల్గొన్నారు.

కలికిరిలో..

కలికిరి: మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి కార్యక్రమాన్ని కలికిరిలో వైఎస్సార్‌సీపీ నాయకులు మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని వైఎస్సార్ విగ్రహానికి నివాళి అర్పించారు. కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ శ్రీకర్‌రెడ్డి, నాయకులు మల్లికార్జున, ఎస్టీడి హరి, జనార్దన్ రెడ్డి, ఖాదర్‌వల్లి, విశ్వనాధ, రఘు, బావాజీ, మధు, భానుప్రకాష్, ముబారక్, షామీర్, గణేష్, సిద్దు, వైఎస్సార్ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు. అలాగే పత్తేగడ గ్రామం కొటాలలో డాక్టర్ వైఎస్సార్ జయంతిని జరుపుకున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు వాసునూరి వెంకటపతి, విఆర్ మునెయ్య, సిద్దు, శివశంకర్, శివయ్య, సంతోష్ పాల్గొన్నారు.

మరువరాని మహానేత వైఎస్సార్

కేవీపల్లె : దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్. రాజశేఖర్‌రెడ్డి తన హయాంలో ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేసి పేదల గుండెల్లో మరువరాని మహానేతగా నిలిచిపోయారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ వెంకటరమణారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని గర్నిమిట్టలో వైఎస్సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కేక్ కట్‌చేసి పంచిపెట్టారు. గర్నిమిట్ట పీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఎంపీపీ ఈశ్వరమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు సి.కె. యర్రమరెడ్డి, వెంకటసిద్దులు, జయరామచంద్రయ్య, రామకొండారెడ్డి, యర్రమరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, యల్లయ్య, రాజన్న, పి. ద్వారకనాథరెడ్డి, సైపుల్లాఖాన్, గణపతిరెడ్డి, రెడ్డెప్పరెడ్డి, ధర్మారెడ్డి, బాలకృష్ణ, నాగసిద్దారెడ్డి, ఆంజినేయులు, యల్లారెడ్డి, రమణారెడ్డి, రమణ, నాగ, నాగార్జున, మల్లికార్జున పాల్గొన్నారు.



తంబళ్లపల్లెలో ..



రామసముద్రంలో..

మరుపురాని మహానేత

తంబళ్లపల్లె: ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకుని మరుపురాని మహానేతగా వై.ఎస్.రాజశేఖరరెడ్డి నిలిచారని మండల కన్వీనర్ చౌడేశ్వర్ అన్నారు. సోమవారం స్థానిక వైఎస్సార్ సర్కిల్‌లోని మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

బి.కొత్తకోటలో..

బి.కొత్తకోట: దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి కార్యక్రమాలు బి.కొత్తకోట మండలంలో వైయస్సార్సీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. బి కొత్తకోట జ్యోతిచౌక్‌లో వైయస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పాగొండ ఖలీల్ ఆధ్వర్యంలో జయంతి వేడుక జరిగింది. వైయస్సార్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పార్టీ మండల కన్వీనర్ ప్రదీప్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఖాదర్ వలీ, సర్పంచులు రవి కుమార్ రెడ్డి, గిరిజ, రుక్మిణి, సాంబశివ పుష్పలత, ఆదెన్న, ఎంపీటీసీ విమలమ్మ, రాయలసీమ రమేష్ రెడ్డి, కంబాలపల్లి శంకర్ రెడ్డి పాల్గొన్నారు. మండలంలోని నాయనబావిలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రామచంద్ర, ఎంపీటీసీ రామసుబ్బారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రెడ్డమ్మ, లోకనాథరెడ్డి, జీవీ, పాల్గొన్నారు.

కలకడలో..

కలకడ : పేద ప్రజలకు ఎంతో మేలు చేసి పేదల గుండెల్లో కొలువైన మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని వైఎస్సార్ సీపీ కన్వీనర్ కమలాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం వైఎస్సార్ జయంతిని పురస్కరించుకుని కలకడ మూడు రోడ్ల కూడలిలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు వెంకట్రమణరెడ్డి, పార్టీ సచివాలయ కన్వీనర్ మోహన్ రాజ్, సద్దాం, హరినాథ్‌నాయుడు, టౌన్ కన్వీనర్ కరీముల్లా, జిలానీ, ప్రదీప్‌రెడ్డి, కెఎస్ మస్తాన్, జివి కిషోర్, సుల్తానీబాష, కుమార్‌రెడ్డి, నటరాజ్, వెంకటేశ్వర పాల్గొన్నారు.

గుర్రంకొండలో..

గుర్రంకొండ: గుర్రంకొండలో మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించారు. సోమవారం స్థానిక బస్టాండులో మహానేత చిత్రపటానికి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వైఎస్సార్ అమర్‌రహే అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. మండల పార్టీ కన్వీనర్ ముక్తియార్, వైస్ ఎంపీపీ కరుణాకర్, సర్పంచ్ నాగేంద్ర, మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్లు గణేష్, శ్రీనివాసులు, శ్రీనివాసులు రెడ్డి, శోభనాల రమేష్, వార్డు సభ్యులు ఇర్ఫాన్, రాజు, నాయకులు విశ్వనాథ్‌రెడ్డి, బాబు,గౌస్, ఫయాజ్‌లు పాల్గొన్నారు.

రామసముద్రంలో..

రామసముద్రం: మండల కేంద్రంలోని అంబేడ్కర్ సర్కిల్లో మహానేత వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఎంపీపీ కుసుమ కుమారి, వాల్మీకి సంఘం జిల్లా నాయకులు దొడ్డిపల్లి ఆనంద, వైస్ ఎంపీపీ రమణారెడ్డి, మాజీ సింగిల్ అధ్యక్షులు కేశవరెడ్డి లు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో నాయకులు భాస్కర్ గౌడ్, అంబేడ్కర్ సేన నాయకులు భాస్కర్, సిహెచ్ ప్రకాష్, శివ, రెడ్డెప్పనాయుడు, రెడ్డిశేఖర్, సర్దార్, మస్తాన్, హైదర్, కత్తి వాలెప్ప, కేశవ, రాధా, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.



కురబలకోట: అంగళ్లలో వైఎస్సార్ జయంతి వేడుకలు



పెద్దతిప్పసముద్రంలో వైఎస్సార్ జయంతి



పెద్దమండ్యంలో కేక్ కట్ చేస్తున్న పార్టీ నాయకులు



కలికిరి ఆర్టీసీ బస్టాండ్ వద్ద వైఎస్సార్ విగ్రహానికి నివాళి



కేవీపల్లె: కేక్ కట్‌చేసి పంచిపెడుతున్న నాయకులు



కలకడలో వైఎస్సార్ విగ్రహానికి నివాళి



బి.కొత్తకోట: నాయనబావిలో వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులు

సంక్షేమ సారథి వైఎస్సార్

వాల్మీకిపురం: మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను సోమవారం వైఎస్సార్‌సిపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గంగులమ్మ ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ డిగ్రీ కళాశాల వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సర్పంచ్ గంగులమ్మ మాట్లాడుతూ దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను కొనసాగిస్తామన్నారు. వైఎస్సార్ తనయుడు, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డితో తమకు ప్రజలకు సేవ చేసుకునే అవకాశం కలిగిందన్నారు. మహానేత స్ఫూర్తితో ప్రజల కోసం శ్రమిస్తామని పేర్కొన్నారు. వైఎస్సార్ ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, 104, 108, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన, తదితర పథకాలతో లక్షలాది మంది లబ్ది పొందారన్నారు. దివంగత మహానేత ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి అండగా నిలవాలన్నారు. అలాగే చింతపర్తి, గండబోయనపల్లిలోని వైఎస్ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు నీళ్లభాస్కర్, కేశవ రెడ్డి, శ్రీధర్‌రాయల్, మహబూబ్‌బాషా, ఇబ్రహీం, ఆనంద, మునిభాస్కర్, రాయుడు, రఘు, రవి, సురేష్ రెడ్డి, శివారెడ్డి, సైపుల్లా, చికెన్‌మస్తాన్, ఇలియాస్, చలపతి, రామక్రిష్టారెడ్డి, రాజగోపాల్ రెడ్డి, రాజేష్, చంద్రశేఖర్, మునిభాస్కర్, రాజాబాబు, మహేష్, శ్యామ్, రెడ్డెప్ప రెడ్డి, విశ్వనాథ్, పులిబ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.



వాల్మీకిపురం : వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు, కార్యకర్తలు

వాహనాల అద్దె చెల్లించాలని విన్నపం

మదనపల్లె : ఎన్నికల విధులకు సంబంధించి అద్దె ప్రాతిపదికన తీసుకున్న వాహనాలకు బాడుగ బకాయిలు చెల్లించాలని నవయువ కార్ డ్రైవర్స్, ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు ఆర్డీఓ హరిప్రసాద్‌కు వినతి పత్రం సమర్పించారు. సోమవారం ఆర్డీఓ కార్యాలయంలో జరిగిన ప్రజాసమస్యల పరిష్కార వేదికకు అర్జీలు వెల్లువెత్తాయి. మదనపల్లె రెవెన్యూ డివిజన్ పరిధిలో పలువురు తమ సమస్యలపై ఆర్డీఓకు అర్జీలను అందజేసి, సమస్యలను పరిష్కరించాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా నవయువ కార్ డ్రైవర్స్, ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ...మదనపల్లె, తంబళ్లపల్లె నియోజకవర్గాల్లో ఎన్నికల విధులకు సంబంధించి 100 వాహనాలను అధికారులు అద్దెకు తీసుకున్నారన్నారు. వీటికి సంబంధించి 28 లక్షల 30 వేల 230 రూపాయలు అద్దె బకాయిలు రావాల్సి ఉందన్నారు. తక్షణమే తమ వాహన అద్దెలు చెల్లించాల్సిందిగా వినతి చేశారు. మదనపల్లె డివిజన్ డఫ్, డంబ్ సొసైటీ సభ్యులు జి.కృష్ణమూర్తి ఆధ్వర్యంలో చెవిటి, మూగసభ్యులు.. వంద శాతం వికలత్వం ఉన్నప్పటికీ తమ పెన్షన్‌లు తొలగించారని, వాటిని పునరుద్ధరించాలని కోరారు. ప్రతి మూగ, చెవిటి వారికి రూ.3,000 నిరుద్యోగ భృతి అందించాలన్నారు. ఉచిత గృహం నిర్మించి ఇవ్వాలన్నారు. మదనపల్లె మండలం కొత్తవారిపల్లె రెవెన్యూగ్రామంలోని సామకొండకు సరిహద్దులు గుర్తించి, అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని ఉమ్మడి వనరుల అభివృద్ధి సమితి సభ్యులు అర్జీ సమర్పించారు. హోంగార్డులకు ప్రభుత్వ ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని హోంగార్డ్ అసోసియేషన్ సభ్యులు ఆర్డీఓకు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఏఓ శ్రీనివాసులు, సీడీపీఓ సుజాత, డివిజన్ అధికారులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు

మదనపల్లె : ఖరీఫ్ పంటకాలానికి సంబంధించి రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించాలనే లక్ష్యంతో పట్టణంలోని ఎరువులు, విత్తనాల దుకాణాల్లో రాష్ట్రస్థాయి బృందం ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు ఏఓ నాగప్రసాద్ తెలిపారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.... కర్నూలు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎన్.సాల్‌రెడ్డి ఆధ్వర్యంలో తనిఖీలు జరిగాయన్నారు. రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు ఎంఆర్‌పీ ధరలకే అందించాలని, నకిలీలు అమ్ముతున్నట్లు విచారణలో తెలిసినట్లయితే కఠినచర్యలు ఉంటాయని దుకాణదారులను హెచ్చరించారు. తనిఖీల్లో రికార్డులు సక్రమంగా నిర్వహించడం లేదని తేలడంతో రూ.5.02లక్షల విలువ కలిగిన 18.60 టన్నుల ఎరువులకు అమ్మకపు నిలుపదల ఆదేశాలు జారీచేశారు. తనిఖీల్లో తిరుపతి విజిలెన్స్ ఎస్‌ఐ రామకృష్ణనాయక్, అన్నమయ్య జిల్లా టెక్నికల్ ఏఓ వెంకటమోహన్ పాల్గొన్నారు.

కలికిరిలో..

కలికిరి: మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను సోమవారం విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తనిఖీ చేశారు. అధికారులు సాలు రెడ్డి, ఎం.రామక్రిష్ణ నాయక్ లు దుఖానాలలో నిల్వలు, రికార్డులను, అనుమతులున్న మందులే విక్రయించాలన్నారు. స్టాకు, విక్రయాలు రికార్డులు సక్రమంగా నిర్వహించాలని దుకాణ యజమానులను ఆదేశించారు. కార్యక్రమంలో డీఏఓ కార్యాలయ ఏఓ వెంకటమోహన్, ఏఓ మమతారెడ్డి పాల్గొన్నారు.

జిల్లా ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ తనిఖీ

మదనపల్లె: ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ ను సెంట్రల్ డ్రగ్ ఇన్స్‌పెక్టర్ రఘువరన్ తనిఖీ చేశారు. మదనపల్లె డ్రగ్ ఇన్స్‌పెక్టర్ కేశవరెడ్డితో కలిసి బ్లడ్ బ్యాంక్‌లోని అన్ని విభాగాలను పరిశీలించారు. బ్లడ్ స్టోరేజ్, రక్త సేకరణ, బ్లడ్ బ్యాంక్ నిర్వహణపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. బ్లడ్ బ్యాంక్ ఆడిట్ వివరాలు, గత ఐదు సంవత్సరాలుగా బ్లడ్ బ్యాంక్ ద్వారా అందించిన బ్లడ్ ప్యాకెట్ల సంఖ్య, సేకరించిన బ్లడ్ ప్యాకెట్ల సంఖ్య తదితర వివరాలను రికార్డులలో పరిశీలించారు. సెంట్రల్ డ్రగ్ ఆర్గనైజేషన్ వారి నియమ నిబంధనలకు అనుగుణంగా బ్లడ్ బ్యాంకులో సౌకర్యాలు ఉన్నాయా? లేదా?. సురక్షిత మార్గంలో రక్త సేకరణ చేస్తున్నారా? లేదా? రక్త సేకరణకు ఆలంబిస్తున్న విధానాలను పూర్తిస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించారు. తనిఖీ వివరాలను సెంట్రల్ డ్రగ్ ఆర్గనైజేషన్‌కు అందజేయనున్నట్లు తెలిపారు. పరిశీలన అనంతరం బ్లడ్ బ్యాంక్ రెన్యూవల్‌కు సీడీఎస్‌డీఓ అనుమతులు మంజూరు చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఆస్పత్రి బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులు డాక్టర్ అమరావతి డాక్టర్ భార్గవ్, పేథాలజిస్ట్ సునీత తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్

– ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

మదనపల్లె : విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ సాధ్యమని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా అన్నారు. సోమవారం పట్టణంలోని మున్సిపల్ ఉర్దూపాఠశాల, బాలాజీనగర్, వివేకానంద మున్సిపల్ స్కూల్, జెడ్పీ హైస్కూల్, జీఆర్‌టీ స్కూల్‌లో విద్యార్థులకు స్టూడెంట్ కిట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చేందుకు విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకెళ్లాలన్నారు. ఉన్నత చదువులు చదివి ప్రయోజకులు కావాలని ఆకాంక్షించారు. విద్యాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి అనేక పథకాలను అమలుచేస్తున్నారని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ విద్యావంతులైనప్పుడే సమాజం అన్నివిధాలా అభివృద్ధి చెందుతున్నారు. ఉపాధ్యాయులు పిల్లలకు నాణ్యమైన విద్యను బోధించాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు చదువుకునేందుకు అవసరమైన అన్ని పుస్తకాలు, విద్యాసామగ్రిని స్టూడెంట్ కిట్స్ రూపంలో అందించామని, ప్రతి ఒక్కరూ బాగా చదువుకుని, పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నాదెళ్లవిద్యాసాగర్, డీవైఈఓ శ్రీరామపురుషోత్తం,హెచ్ఎంలు సుబ్బారెడ్డి, శ్రీదేవి, పఠాన్ మహమ్మద్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు స్టూడెంట్‌కిట్స్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

ఎస్సీ,ఎస్టీల సమస్యల పరిష్కారానికి కృషి

పీలేరు : ఎస్సీ,ఎస్టీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తహసీల్దార్ మహబూబ్‌బాషా, ఎంపీడీఓ ఉపేంద్ర రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ మానటరింగ్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. గత నెల 29న మండలంలోని ఆరెంవారిపల్లె ఎస్టీ కాలనీలో నిర్వహించిన సివిల్ రైట్స్‌డే సందర్భంగా అధికారుల దృష్టికి వచ్చిన సమస్యలపై సమీక్షించారు. వారు మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామానికి చెంచులక్ష్మీ కాలనీగా నామకరణం చేయడానికి కృషి చేస్తామన్నారు.